నమస్తే తెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
5 | ఖమ్మం, సోమవారం 15 జనవరి 2024 | BHADRADRI KOTHAGUDEM

పెద్దమ్మతల్లికి భోగిపండ్ల అభిషేకం

అమ్మవారికి భోగిపండ్లతో అభిషేకం చేస్తున్న అర్చకులు

పాల్వంచ రూరల్, జనవరి 14 : మండల పరిధిలోని పెద్ద మ్మతల్లి ఆలయంలో అర్చ కులు ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా అమ్మ వారికి భోగిపండ్లతో అభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవా రికి పూజలు నిర్వహించారు. తమను చల్లగా చూడాలని భక్తులు అమ్మవారిని వేడుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

భద్రాచలం, జనవరి 14: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలోని మూలవరులకు ఆదివారం ఉదయం అర్చకులు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన చేశారు. సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపుసేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలు భక్తి,శ్రద్ధ లతో నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ మూర్తు లను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణ మహో త్సవం నిర్వహించారు. కల్యాణ దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

రామయ్యకు స్వర్ణ పుష్పార్చన


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, జనవరి 14: భద్రాచలం నియో జకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. పండుగను ఆనందోత్సాహాలతో జరు పుకోవాలని, ప్రతి కుటుంబంలో సంతో షాలు వెల్లివిరియాలని, ప్రతిఒక్కరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇంట సిరులు కురవాలని భగవంతుడిని ప్రార్థిస్తు న్నానని పేర్కొన్నారు.

- నేడు పండుగ జరుపుకొనేందుకు ఉమ్మడి జిల్లావాసులు సిద్ధం
- పిల్లాపాపలతో స్వస్థలాలకు చేరుకున్న జనం
- ఇంటింటా పిండి వంటల ఘుమఘుమలు
- రేపు కనుమ

సంక్రాంతి ఆనందాల డోలి!

కొత్తగూడెం టౌన్, జనవరి 14 : కల్లాల్లో ధాన్యపు రాశులు.. వీధు ల్లో హరిదాసుల కీర్తనాలపనలు.. డూ డూ బసవన్నల విన్యాసాలు.. ఇండ్ల ముందు రంగవల్లుల కళకళలు.. పిండి వంటల ఘుమఘు మలు.. ఇలా పల్లెలన్నీ సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజున మనం ఏటా ఈ పం డుగ జరుపుకొంటాం. సోమవారం పండుగ జరుపుకొనేందుకు ఉ మ్మడి జిల్లావాసులు సిద్ధమయ్యారు. బతుకుదెరువుకు ఇతర ప్రాం తాలకు వెళ్లి పండుగ జరుపుకొనేందుకు వచ్చిన వారితో పల్లెలు కళ కళలాడుతున్నాయి. కొత్త అల్లుళ్లకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. ఎక్కడున్నా భార్యతో కలిసి అత్తవారింటికి వెళ్లడం ఈ పండుగ ప్రత్యేకత. కొందరు ఇదే రోజు పితృ తర్పణాలు సమర్పిస్తారు.

ఖమ్మం రూరల్‌లో ఇంటి ఎదుట ముగ్గులు వేస్తున్న మహిళ

ప్రధాన కూడళ్లలో రద్దీ..

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణాలు, పల్లెల్లోని ప్రధాన కూడళ్లు రద్దీగా కనిపించాయి. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు కిక్కిరిశాయి. బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతూ దర్శనమి చ్చాయి. టీఎస్ ఆర్టీసీ ప్రత్యేకంగా కేటాయించిన బస్సు సర్వీసులు సైతం ప్రయాణికులతో నిండాయి. కొందరు ప్రయాణికులు సొంతూ రికి చేరుకునేందుకు కార్లను సైతం హైర్ చేసుకుని గమ్యస్థానాలు చేరు కున్నారు. కొనుగోలుదారులతో వ్యాపార సముదాయాలు రద్దీగా కని పించాయి. వస్త్రాలు, ఆభరణాలు కొనేవారితో కిటకిటలాడాయి.

పతంగులకు గిరాకీ..

ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మార్కెట్లో పతంగులకు మంచి గిరాకీ ఉన్నది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలకు చెందిన పిల్ల లు పతంగులు ఎగురవేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. మార్కె ట్‌లో ప్రస్తుతం రకరకాల పతంగులు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో పతంగి రూ.5 నుంచి రూ.500 వరకు ధర పలుకుతు న్నాయి. పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు పెద్దలు వారిని గమ నిస్తూ ఉండాలని, ముఖ్యంగా డాబాలపై ఎగురవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రైలుపట్టాలు, ప్రధాన రహదారులు, చెరు వులు, కుంటల పక్కన అసలు ఎగరవేయకపోవడం శ్రేయస్కరం.

రేపు కనుమ

సంక్రాంతి తర్వాతి రోజును మనం కనుమ అంటాం. ఈరోజు రైతుల ఇండ్లలో మహిళలు పశువులను దేవతలుగా పూజిస్తారు. వ్యవసాయానికి మరింత సాయపడాలని వాటిని వేడుకుంటారు. ఇదేరోజు మాంసాహారం వండి ఇంటిల్లీపాది ఆరగిస్తారు. భోగి, సంక్రాంతి రోజు మంసాహారం తినని వారంతా కనుమరోజు తినేం దుకు ఇష్టపడతారు. కొందరు పలు రకాల మంసాహారాలు వండి బంధుమిత్రులతో కలిసి తింటూ ముచ్చట తీర్చుకుంటారు.

పాతకు స్వస్తి చెప్పి నవతకు నాంది పలికి !

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భోగి మంటలు
- ఇంటిముందు మెరిసిన రంగవల్లులు
- పిల్లలపై భోగి పండ్లు పోసిన పెద్దలు

కొత్తగూడెం టౌన్, జనవరి 14: ఉమ్మడి జిల్లావాసులు ఆది వారం ఘనంగా భోగి పండుగ నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి చిన్నాపెద్దా వీధుల్లో భోగి మంటలు వేశారు. మంటల్లో వంట చెరకు, పిడకలతోపాటు ఇంట్లో మూలన పడిన పాత వస్తువులు, ఫర్నీచర్‌ను దహనం చేశారు. మహిళలు ఇంటి ముందు రంగవల్లులు వేశారు. వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెట్టారు. గోమాతకు పూజలు నిర్వహించారు. కొందరు ఇంట్లో బొమ్మల కొలువు పెట్టి బంధుమిత్రులను ఆహ్వానిం చారు. తమ పిల్లలపై భోగి పండ్లు పోయించారు. తమ ఆల యాలకు వెళ్లి ఇష్టదేవతలకు పూజలు చేశారు.

భద్రాచలం పట్టణంలో భోగిమంట వేస్తున్న స్థానికులు

పాల్వంచ పట్టణంలో భోగి మంట వేస్తున్న కాలనీ వాసులు

వైభవోపేతంగా గోదారంగనాథుల కల్యాణం

భద్రాచలంలో ముగిసిన ధనుర్మాసోత్సవాలు

భద్రాచలం, జనవరి 14 : గత నెల 17వ తేదీ నుంచి భద్రాచలం దివ్యక్షేత్రంలో ప్రారంభమైన ధనుర్మాసోత్స వాలు ఆదివారంతో ముగిశాయి. సంక్రాంతి పండుగ ముందు రోజు భోగి పండుగనాడే గోదారంగనాథుల కల్యాణం నిర్వహించడం ఆచారంగా వస్తోంది. ఈ క్రమంలోనే ఉదయం గోదారంగనాథులను బేడా మండ పంలో వేంచేపు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆండాళ్ అమ్మవారు అనుగ్రహించిన తిరుప్పావైలోని 30వ పాశు రాన్ని ఆలపించారు. ఆండాళ్ అమ్మవారు తాను చేసిన ధనుర్మాస వ్రతం కారణంగా శ్రీకృష్ణ పరమాత్మను పొందింది. శ్రీరంగనాథుడు ఆమెనే స్వయంగా వరించి పాణిగ్రహణం చేశాడు. ముందుగా విశ్వక్సేన ఆరాధన, కర్మణ పుణ్యాహవాచన చేసి అమ్మవారికి, స్వామివారికి కంకణధారణ చేశారు. తర్వాత అమ్మవారికి యోక్త్రధా రణ, అయ్యవారికి యజ్ఞోపవీతధారణ, కంకణధారణ చేశారు. ఆ తదుపరి స్వామివారి, అమ్మవారి వంశప్రవ రను భక్తులకు, భక్తుల గోత్రనామాలను స్వామివారికి విన్నవించారు. అనంతరం గోదారంగనాథుల వార్షిక కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. గోదారంగ నాథుల కల్యాణం సందర్భంగా అర్చకులు సంప్రదాయ బద్ధంగా నృత్యం చేశారు. సంక్రాంతి సెలవులు కావ డంతో రామాలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయ డంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు.

పర్ణశాలలో...

పర్ణశాల, జనవరి 14: ధనుర్మాస వ్రత మహోత్సవం సందర్భంగా పర్ణశాల అనుబంధ ఆలయమైన రామాల యంలో ఆదివారం అర్చకులు శ్రీగోదా రంగనాయక స్వామి కల్యాణం నిర్వహించారు. మంగళాష్టకాలు మహా సంకల్పం, జీలకర్ర బెల్లం మాంగళ్యం, పూజధారణ చేప ట్టారు. ఏర్పాట్లను ఏఈవో శ్రవణ్‌కుమార్, సూపరింటెం డెంట్ కత్తి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

గోదారంగనాథుల కల్యాణం జరిస్తున్న అర్చకులు

చర్లలో...

చర్ల, జనవరి 14: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించు కుని మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, పాత చర్లలోని సీతారామ లక్ష్మణ భక్తాంజనేయస్వామి ఆలయం, దుమ్ముగూడెంలోని ఆత్మారామ చంద్రస్వామి ఆలయంలో ఆదివారం అర్చకులు గోదా రంగనాథస్వా మి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వేడుకకు అధి క సంఖ్యలో భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.